


భూసమస్యల పరిష్కారానికే భూభారతి

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
బుధవారం | 30 ఏప్రిల్, 2025 | పేజీలు : 06

# భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**ప్రజాపక్షం/మోతె:** భూ భారతి చట్టంతో గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని స్వస్తిక్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా అద నపు కలెక్టర్ ప రాంబాబుతో కలిసి మాట్లాడారు. ధర ణితో చాలా సమస్యలు పరిష్కారం కాలేదని వాట న్నింటిని భూ భారతితో పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. జూన్ 2 తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాకు ఒక మండలంలను ఫైలెట్ ప్రాజెక్టుగా తీసు కోని సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. విఆర్ఓ వ్యవస్థ రద్దు కావడంతో భూ సమస్యలు ఎవ రికి చెప్పుకోవాలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డార న్నారు. రెవెన్యూ వ్యవస్థను బలపర్చేందుకు అధికా రాలు వికేంద్రికరణ చేస్తూ ప్రతి గ్రామానికి గ్రామ పాలన అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా అసైన్మెంట్ కమి టీలు వేసి రక్షించనున్నట్లు తెలిపారు. ధరణిలో ఒకరి భూమిపై కోర్టు కేసు ఉంటే ఆ సర్వే నెంబర్ లోని అంత నిషేధిత జాబితాలో ఉండేదని భూ భార తిలో వివాదం ఉన్న భూమినే నిషేధిత జాబితాలో ఉంటుందన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ ధరణి అమలు తర్వాతవిఆ ర్ఓ, విఆర్ఎలు రద్దు కావడంతో తహసీల్దార్‌లకు అధికారాలు తగ్గించటంతో చిన్న సమస్యకు కలెక్టరే ట్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలంటే రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలప ర్చేందుకు జిల్లాలో 279మంది గ్రామ పాలనాధికా రులు రాబోతున్నట్లు తెలిపారు. అనంతరం భూ భారతి చట్టం గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సీతారాం నాయక్, తహసీల్దార్ బి శ్రీకాంత్, ఎంపిడిఓ ఆంజనే యులు, జలసాధన సమితి వ్యవస్థాపకులు దుచ్చర్ల సత్యనారాయణ, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# మే 25లోగా బ్యాంకులు సమ్మతి పత్రాలను ఇవ్వాలి : కలెక్టర్




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రాజీవ్ యువ వికాసం పథకం కింద గుర్తించిన, అర్హులైన లబ్ధిదారులకు మే 25 లోగా బ్యాంకులు సమ్మతి పత్రాలను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసం పై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా, బ్యాంకర్లు రాజీవ్ యువ వికాస పథకం కింద గుర్తించిన లబ్ధిదారులకు సమ్మతి ఇవ్వడంలో జాప్యం చేయవద్దని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా అమలు చేస్తున్న పథకాలలో రాజీవ్ యువ వికాస పథకం ఒకటని, అందువల్ల మండల స్థాయి కమిటీలు గుర్తించిన, అర్హులైన వారికి మే 25 నాటికి సమ్మతి పత్రాలు ఇవ్వాలని చెప్పారు. అంతేకాక లబ్ధిదారులందరికీ బ్యాంకులలో జీరో అకౌంట్ ప్రారంభించాలని తెలిపారు. లబ్ధిదారులకు మంజూరు చేసే సబ్సిడీ మొత్తం ఈ జీరో అకౌంట్లలో జమ అవుతుందన్నారు. ఎల్ డి ఎం శ్రమిక్, ఇంచార్జ్ ఈ డి ఎస్ సి కార్పొరేషన్ మాన్య నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## కాటేపల్లి ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో

# బాంబు పేలుడు



## ఇద్దరు మృతి: 4 గురికి తీవ్రగాయాలు





**ప్రజాపక్షం/మోటకొండూరు** : మోటకొం డూరు మండలంలోని కాటేపల్లిలో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో ప్రమాదవశాత్తు బాంబు పేలి ఇద్దరు మృతి చెందగా 4 గురికి తీవ్ర గాయాలు అయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాలోకి వెలితే కాటేపల్లి ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ కంపెనీలో గత కొంత కాలంగా పనిచేస్తున్న మోట కొండూరుకు చెందిన దేవిచ రణ్,కాటేపల్లి కి చెందిన గూనుగుంట్ల సందీప్ ప్రమా దంలో మృతి చెందగా, పరి సర ప్రాంత ఉద్యోగులు బి శ్రీకాంత్, లింగస్వామి, ఆర్.శ్రీకాంత్, మహేష్‌లు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కాగా బాదిత కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలని కంపనీలో ముందు ధర్నాకు దిగారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శ కాటపల్లి ప్రీమి యర్ ఎక్స్ క్లోజివ్ కంపెనీలో జరిగిన ప్రమాదంపై స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సందర్శించి మృతుల కుటుంబ సభ్యులను, క్షతగాత్రుల కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని అన్నారు. ప్రమాదం జరిగిన తీరును యాజమాన్యం తో చర్చించి వివరాలు తెలుసుకున్నారు.

# ఐదు క్వింటాళ్ల చేపలు మృత్యువాత



**ప్రజాపక్షం /హాలియా:** మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న చెన్నుకుంట చెరువులో గుర్తుతెలియని వ్యక్తులు విష పదార్థాలను చెరువులో కలప డంతో సుమారు ఐదు గంటల చేపలు మృత్యు వాత పడ్డట్లు చెరువు చైర్మన్ నాశనబోయిన వెంకటయ్య, గ్రామ మాజీ ఉపసర్పంచ్ మేక లింగయ్య, కార్యదర్శి కట్ల శ్రీనులు తెలిపారు. సంఘటనకు సంబంధించిన వివరాలు వారు తెలిపిన ప్రకారం చెన్నుకుంట చెరువును మత్స్యకార సొసైటీ సంఘం లీజుకు తీసుకొని అందులో చేపల పెంపకాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ క్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు చెరువులో చేపలు పెంపకాన్ని గమ నించి అందులో విష పదార్థాలను కలిపినట్లు తెలిపారు. దీనివలన ఇప్పుడిప్పుడే పెరుగు తున్న చేపలు పెద్ద ఎత్తున మృత్యువాత పడ్డా యని చెప్పారు. ఇందులో సుమారు ఐదు క్వింటాళ్ల చేపలు మృతి చెంది ఉంటాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్రంగా నష్ట పోయిన తమ సొసైటీ సంఘాన్ని అధికారులు ఆదుకోవాలని వేడుకున్నారు.




## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి జైలుశిక్ష

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. సోమవారం రాత్రి పట్టణంలోని కొత్తబస్టాండ్‌తో పాటు పలు ప్రాంతాల్లో నిర్వహించిన వాహనాల తనిఖీలో నిర్వహించగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో నలుగురు వ్యక్తులు పట్టుపడినట్లు తెలిపారు. మంగళవారం వారిని కోర్టులో హాజరు పర్చగా సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి బివి రమణ ఒకరికి ఒక రోజు జైలు శిక్ష, రూ. 2వేల జరిమానా, మరో ముగ్గురికి రూ. 4వేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

## ఉద్యమకారుల ఆకాంక్షలు సాధనకై నిరంతర పోరాటం



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల సాధన కోసం తెలంగాణ జనసమితి నిరంతరం పోరాడుతుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ అన్నారు. మంగళవారం పార్టీ 7వ ఆవిర్భావం సందర్భంగా కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ళ పాలనలో ఉద్యమకారులను నిర్లక్ష్యం చేసిందన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శి కృష్ణరెడ్డి, బచ్చలకూరి గోపి, నాగు నాయక్, వినయ్ గౌడ్, శ్రీనివాస్, సుమన్ నాయక్, నగేష్, సతీష్, మురళి పాల్గొన్నారు.

## వాడవాడలా మేడే ఉత్సవాలు

ప్రజాపక్షం/తిరుమలగిరి: మేడే ఉత్సవాల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జీ ఎల్లముల యాదగిరి అన్నారు. మంగళవారం మండలంలోని తొండ గ్రామంలో మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు మేడే ఉత్సవాలను వాడవాడల ఉత్సవభరితంగా నిర్వహించి ఐక్యతను చాటాలన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి ఎస్‌డి ఫయాజ్ మియా, గ్రామ కార్యదర్శి తిపిరాల శ్రీకాంత్, సహాయ కార్యదర్శి ఎల్లముల కొమురెల్లి, సంచు సత్తయ్య, కనుక అశోక్ పాల్గొన్నారు.



## కిశోర బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



ప్రజాపక్షం/మోటకొండూరు : కిశోర బాలికలు బాల్య వివాహాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, బాల్యవివాహాలు జరిగితే బాలికలు అవయవాలు ఎదుగక గర్భం దాల్చితే అనేక సమస్యలు వస్తాయని మోటకొండూరు మండలంలోని అమ్మనబోలు అంగన్‌వాడి టీచర్లు సిద్ధమ్మ, భాగ్యలక్ష్మి, వసంతలు తెలిపారు. వారు మంగళవారం అంగన్వాడీ కేంద్రాలు 1,2,3ల ఆధ్వర్యంలో 11నుండి 18సంవత్సరాల వయస్సు గల కిశోర బాలికలకు బాల్య వివాహల పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సేంద్రీయ వ్యవసాయం చేయడం వల్ల నాణ్యమైన పంటలు ఉండేవని దాంతో మనుషులు పరిపుష్టిగా ఉండేవారని, నేటి సమాజంలో అంతా రెడీమేడ్ ఆహారంతో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, స్త్రీలలో వయస్సు రాకముందే పరిపక్వత ఏర్పడి అనేక సమస్యలు వస్తాయని తెలిపారు. 18 సంవత్సరాలలోపు బాలికలకు వివాహాలు జరిగితే అనేక సమస్యలు వస్తాయని, బ్యాడ్ టచ్, గుడ్ టచ్‌ల గురించి, టోల్ ఫ్రీ నంబర్లు 100, 1098ల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కిశోర బాలికలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి సిబ్బందికి మూడు నెలలుగా రాని జీతాలు



ప్రజాపక్షం /భువనగిరి రూరల్: జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పని చేస్తున్నటువంటి సిబ్బందికి గత మూడు నెలల నుండి జీతాలు రావడం లేదని క్లస్టర్ ఇంజనీర్ల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బాషామోని రాజశేఖర్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా డిఆర్‌డిఒ నాగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంజనీర్ల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బాషామోని రాజశేఖర్ మాట్లాడుతూ ఉపాధి హామీ లోపనిచేస్తున్నటువంటి అన్ని స్థాయిల ఉద్యోగులకు గత మూడు నెల నుండి జీతాలు లేక దుర్భర జీవితం వెల్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గత 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నటువంటి అన్ని స్థాయిల ఉద్యోగులకు పేస్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీలో పని చేస్తున్న సిబ్బంది యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే జెఏసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీలక్ష్మి, ప్రధాన కార్యదర్శి పరశురాములు, టెక్నికల్ అసిస్టెంట్ల జిల్లా అధ్యక్షులు రమేష్, టెక్నికల్ అసిస్టెంట్ల ప్రధాన కార్యదర్శి కె నాగరాజు, వెంకటేష్, శ్రీనివాస్, ఇనాయితలి ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధికై సాంకేతిక ఉచిత శిక్షణ

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : పోచంపల్లి మండలం జలాల్ పురంలోని స్వామి రామానంద తీర్థ శిక్షణ సంస్థలో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ తెలంగాణ ప్రభుత్వం మేధా చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో తెలంగాణా/ఆంధ్ర ప్రదేశ్ లోని నిరుద్యోగ యువతీ యువకులకు 6 నెలల ఉచిత సాంకేతిక శిక్షణకై దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. హస్టల్ భోజన వసతితో పాటు ఉద్యోగం కల్పించబడును. ఐటిఐ/డిప్లొమా పాస్‌తో ఎలక్ట్రీషియన్ డొమెస్టిక్ సోలార్ సిస్టమ్ ఇన్స్టాలేషన్ సర్వీస్, పదవ తరగతి అర్హతతో కంప్యూటర్ హార్డ్ వేర్ ,సెల్ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్, సిసి టీవీ టెక్నిషియన్, 8వ తరగతి అర్హతతో టైలరింగ్, ఎంబ్రాయిడరీ, జర్దాజి, క్విల్ట్ బ్యాగ్స్ మేకింగ్ కోర్సులలో ఉచిత సాంకేతిక శిక్షణ ఇవ్వనున్నట్లు ఆసక్తి అర్హత గల అభ్యర్థులు వయస్సు 1825 సంవత్సరముల మధ్య ఉండాలి. చదువు మధ్యలో ఉన్నవారు అర్హులు కారు. అర్హతల ఒరిజినల్ సర్టిఫికెట్స్ జిరాక్స్ సెట్, ఆధార్ కార్డు,పాస్పోర్ట్ ఫోటోలు, ఇన్ కమ్ సర్టిఫికెట్‌తో మే నెల 7వ తేదీన ఉదయం 10 గంటలకు నేరుగా శిక్షణ సంస్థలో హాజరు కావాలని సంస్థ డైరెక్టర్ పిఎ స్ఎస్ఆర్ లక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరింత సమాచారం కోసం 9133908000, 9133908111, 9133908222, 9948466111లకు సంప్రదించవచ్చు.

## గాన కోకిల బెల్లి లలిత జయంతి వేడుకలు



ప్రజాపక్షం/భువనగిరి : శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ గాన కోకిల, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకురాలు బెల్లి లలితక్క జయంతి వేడుకలను యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం బరి గీసి కొట్లాడిన వీర వనిత బెల్లి లలితక్క అని, ఆమె ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అమరవీరుల పేరుపైన భవనం నిర్మించి, బెల్లి లలితక్క విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసి ఆమె స్మారకార్థం ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పాఠ్య పుస్తకాలలో లలితక్క జీవిత చరిత్రను చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లి చంద్రశేఖర్ యాదవ్, గుండెబోయిన సురేష్ యాదవ్, ర్యాకాల రమేష్ యాదవ్, పార్వతి దశరథ యాదవ్, రంజిత్ యాదవ్, మధుకర్ యాదవ్, పుట్ట శివ యాదవ్, భాగ్యరాజు యాదవ్, బాత్క అశోక్ యాదవ్, బదుగు ఉదయ్, అవుశెట్టి వంశి యాదవ్, శ్రీ కృష్ణ యాదవ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పిసిసి పరిశీలకునికి స్వాగతం

ప్రజాపక్షం/భువనగిరి : యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్యుల సమావేశానికి విచ్చేసిన పిసిసి పరిశీలకులు డాక్టర్ పులి అనిల్ కుమార్, ధన్వంతరికి యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరి ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికి ఈ సందర్భంగా వారిని సన్మానించారు. సందర్భంగా కాంగ్రెస్ నియమించే పార్టీ కమిటీలలో దళితులకు వారి జనాభా దామాషా ప్రకారం అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్లు నాగారం శంకర్, పులిగిల్ల బాలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చుక్క స్వామి, తొర్రి సురేష్, పల్లెర్ల యాదగిరి అందె నరేష్, బండారు బాల నరసింహ, ఎర్ర శ్రీరాములు, చిలుక కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.


## సిఎం సహాయ నిధి పేదలకు వరం



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: సిఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు అన్నారు. మండలంలోని కాల్వపల్లి గ్రామంలో నేరెళ్ల వెంకటయ్యకు రూ.42వేలు, నిమ్మల సైదమ్మకు రూ.37500 సీఎం సహాయ నిధి చెక్కులు మంజూరు కాగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం తలకొప్పుల సైదులు లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా పేద కుటుంబాలకు సీఎం సహాయ నిది చెక్కులు మంజూరు అయ్యాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దామ సైదులు, ఉడిదే అంజయ్య, జంగిలి లింగయ్య, ధీరావత్ లింగానాయక్, రామయ్య, కృష్ణ, శివ, నరేష్, బదేటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ఛార్జీలు వసూలు చేయొద్దు

ప్రజాపక్షం/చిట్యాల: ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గర ధాన్యం లోడింగ్ కోసం వేచిఉండే లారీలకు రైతుల నుండి అదనంగా ఛార్జీలు వసూలు చేయవద్దని సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి నగేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంపై నల్లగొండ జిల్లా చిట్యాల తహసిల్దార్‌కు మంగళవారం వినతి పత్రాన్ని అందజేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ రైస్ మిల్లర్లకు ప్రభుత్వం కేటాయించిన ధాన్యం సరిపోకపోవడం వల్ల అదనంగా దిగుమతి చేసుకోలేమని మిల్లు యజమానులు తెలియజేస్తుండటంతో మండలంలోని కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గరకు లారీలు రాక రైతులు ఇబ్బందులకు గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్యాలగూడెం ఇతర ప్రాంతాలకు ధాన్యం బస్తాలు పంపకుండా ఇక్కడే కొనుగోలు చేసి రైతులకు సహకారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరూరి శ్రీను, శీలా రాజయ్య, రూపని ఇద్దయ్య, బొడ్డు బాబురావు, వడ్డగని మహేష్, గుండాల యాదయ్య, పల్లపు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.






## బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం

**ప్రజాపక్షం/తుంగతుర్తి:** బిఆర్ఎస్ వరంగల్ సభతో కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో కలవరం మొదలైందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సభకు రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు భారీ ఎత్తున తరలి రావడంతో కాంగ్రెస్ నాయకులకు భయం పట్టుకుందన్నారు. బిఆర్ఎస్‌కు పదేళ్ళలో ప్రజల నుండి వచ్చిన వ్యతిరేకత కన్న కాంగ్రెస్ 16నెలల్లో అంతకు మించి మూట కట్టుకుందన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలో రావడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గునగంటి సతీష్ ఉన్నారు.

## మేడే వేడుకలను ఘనంగా జరుపుకోవాలి



**ప్రజాపక్షం/మునగాల:** రేపు జరగబోయే మేడే వేడుకలను ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్‌రెడ్డి మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో మోటార్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మేడేను ప్రజలు ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా ఇన్‌ఛార్జి కాసర్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తక్కెళ్లపాటి సాయి, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, మునగాల మండల మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కాశీ నాగార్జున, పచ్చిపాల శ్రీనివాస్, షేక్ అలీమ్, గుంజా వెంకన్న, కృష్ణ, ముక్కొల్లు వెంకటేశ్వరరావు, అక్బర్‌మేస్త్రి, కోటమేస్త్రి, ముత్యాల బ్రహ్మం మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## అరుణదేవి మృతి బాధాకరం

**ప్రజాపక్షం/డిండి;** డిండి పిఏసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్‌రావు తల్లి మాధవరం అరుణదేవి మృతి బాధాకరం అని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ లు అన్నారు. మంగళవారం అరుణదేవి దశదిన కర్మ కార్యక్రమంలో వారు పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరుణదేవి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. వారి వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు, టివిఎన్‌రెడ్డి, వల్లపురెడ్డి, ముత్యపురావు, రాజవర్ధన్‌రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శిపై దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని ధీరావత్‌తండా పంచాయతీ కార్యదర్శి కోల సాయికుమార్‌పై దుర్భాషలాడి దాడి చేసిన వ్యక్తిపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ పంచాయతీ కార్యదర్శుల సంఘం సభ్యులు కోరారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో, ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందచేసి వారు మాట్లాడుతూ సోమవారం ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ కోసం వెరిఫికేషన్ ఆఫీసర్, ఇరిగేషన్ ఏఈ సహాయం నిమిత్తం పంచాయతీ కార్యదర్శి కోల సాయికుమార్ గ్రామానికి వెళ్లగా వెరిఫికేషన్ అంశంతో ఎలాంటి సంబంధం లేని పంచాయతీ కార్యదర్శిపై గ్రామానికి చెందిన పానుగోతు నాగరాజు అనే వ్యక్తి నేను చెప్పిన పేర్లు ఎందుకు జాబితాలో నమోదు చేయలేదని దుర్భాషలాడి దాడి చేశారన్నారు. దాడి చేసిన వ్యక్తి నాగరాజుపై ఉన్నతా



ధికారులు కఠిన చర్యలు తీసుకోని ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలన్నారు. అదేవిధంగా సర్వేను పూర్తిగా వెరిఫికేషన్ ఆఫీసర్‌కు కేటాయించి సర్వే సమయాన్ని సాయంత్రం వేళల్లో కాకుండా ఉదయం వేళల్లో చేసేలా అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నూకల రవీందర్‌రెడ్డి, మాధవరెడ్డి, భద్రయ్య, కోడిరెక్క శైలజ, రమణ, బంటు మహేష్, రవికిరణ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘం అభివృద్ధికి సమష్టిగా ముందుకు సాగాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సంఘం అభివృద్ధికి సభ్యులు సంఘటితంగా ముందుకు సాగాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఐక్యంగా ఉన్నప్పుడే హక్కులు సాధింపబడుతాయని అన్నారు. పేద కులస్తుల సమగ్ర అభివృద్ధికి సభ్యులు సహకారం అందించాలన్నారు. త్వరితగతిన భవన నిర్మాణం పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రతి సభ్యుడిపై ఉందన్నారు. ముఖ్యంగా విద్యలో రాణిస్తున్న పేద విద్యార్థులకు అన్ని విధాలుగా సహాయ సహకరాలు అందిస్తామని హామి ఇచ్చారు. తొలుత కమిటీ నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రాయించు నరసింహా, మేడిపల్లి సైదులు, కోశాధికారి రాచమల్ల వెంకన్న, జిల్లా నాయకులు కృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షుడు కేతపల్లి యాదగిరి, మాజీ అధ్యక్షుడు జంపాల సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు హనుమంతు, గోలి యాదగిరి, జాజుల శ్రీను తదితరులుపాల్గొన్నారు.

## యువత మత్తుకు బానిస కావొద్దు

**ప్రజాపక్షం/చిట్యాల:** యువత గంజాయి, డ్రగ్స్, మద్యం లాంటి మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా తమ ఉజ్వలమైన భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని డివైఎఫ్ఐ రాష్ట్ర శాఖ అధ్యక్షులు కోట రమేష్ సూచించారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో మల్లం యాదయ్య 29వ వర్ధంతిని పురస్కరించుకుని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీ బాల్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మత్తు పదార్ధాలతో పాటు, ఆన్‌లైన్, క్రికెట్ బెట్టింగ్‌లాంటి జూదాలకు దూరంగా ఉండాలన్నారు. యువతకు చెడు మార్గాలకు కారకాలుగా ఉన్న ప్రతి విషయంపై ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను తీసుకు వచ్చి నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు.



స్నేహభావంతో క్రీడలను పూర్తి చేసుకోవాలని క్రీడాకారులకు ఈ సందర్భంగా రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, నాయకులు కూనూరు గణేష్, వడ్డగాని మహేష్, దేశబోయిన నర్సింహ్మా, అరూరి పవన్, మేడి మనోజ్, నాతి వెంకటరామయ్య, సురకంటి మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చలో బస్ భవన్ కరపత్రం ఆవిష్కరణ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఆర్‌టిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పని భారం తగ్గించాలని, అధికారుల వేధింపులులను ఆపాలని డిమాండ్ చేస్తూ మే 3న నిర్వహించే చలో బస్ భవన్‌ను విజయవంతం చేయాలని సూర్యాపేట డిపో కమిటి ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి, వైస్ చైర్మన్ జి అబ్రహం, రీజీనల్ కార్యదర్శి వై చంద్రయ్యలు అన్నారు. మంగళవారం డిపో ఎదుట ఛలో బస్ భవన్ కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్‌టిసి కార్మికుల పనిభారం తగ్గించాలన్నారు. అధికారులు, సూపర్‌వైజర్లు వేదింపులు, కక్ష సాధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. డి రవికుమార్, మోహన్, యూసుబ్, శంకరయ్య, ఎఎన్ రెడ్డి, భిక్షం పాల్గొన్నారు.





## పాఠశాలల ప్రారంభానికి ముందే దుస్తులు అందించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** 2025/26 విద్యా సంవత్సరం ప్రారంభానికి మహిళ సంఘాలు దుస్తులు అందించాలని మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కుడకుడలో 25 మహిళ సంఘాలకు పట్టణ సమాఖ్య ద్వారా కేటాయించిన 3632 యూనిఫాంల కుట్టడాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రైవేట్ కళాశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు దుస్తులను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాటిలోని 43 పాఠశాలల విద్యార్థులకు కావాల్సిన దుస్తులను పై సంఘాలకు కేటాయించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళ సంఘాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి చింతమళ్ళ రమేష్, మెప్మా సిబ్బంది కె రేణుక, ఇ శ్వేత, ఎన్ రోజా, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సంజయ్ సింగ్వీకు నివాళులు




**ప్రజాపక్షం/సూర్యాపేట:** కార్మికోద్యమంలో గత 40 సంవత్సరాలుగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర పోలీట్ బ్యూరో సభ్యులు, టియుసిఐ ఆలిండియా కార్యదర్శి కామ్రేడ్ సంజయ్ సింగ్వి ఎన్నో ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సంజయ్ సంగ్వి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగ్వి మరణం పార్టీకి తీరని లోటని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, నాయకులు పేర్ల నాగయ్య, గొడ్డలి నర్సయ్య, సయ్యద్, లింగయ్య, వీరబాబు, సూరం రేణుక, శివ, సునీల్ పాల్గొన్నారు.

## పెన్షనర్స్ భవన్‌లో ఘనంగా సామూహిక జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/కోదాడ:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాదిన్నర కాలం గడుస్తున్న పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతరామయ్య అన్నారు. మంగళవారం కోదాడ పట్టణం పెన్షనర్స్ భవన్‌లో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏప్రిల్‌లో నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. విశ్రాంత ఉద్యోగులు ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యాన్నికి మంచిదని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా గడపాలన్నారు. వారిని శాలువా మెమోంటోలతో ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో రఘువరప్రసాద్, హనుమారెడ్డి, విద్యాసాగర్,పొట్టా నర్సయ్య, వరప్రసాద్, బ్రమరాంబ, శోభ, బిక్షం తదితరులు పాల్గొన్నారు.





## హింగ్లాజ్ మాతా ఆలయంలో పూజలు

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; మండల పరిధిలోని కొర్ర తండా గ్రామంలో మంగళవారం హింగ్లాజ్ మాతా ఆలయ ప్రారంభోత్సవంలో మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హింగ్లాజ్ మాతా ఆశీస్సులు పొందాలని అన్నారు. ప్రతి ఒక్కరు ధర్మ మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొర్రతండా మాజీ సర్పంచ్ కొర్ర లచ్చిరాంనాయక్, ఆలయ బావోజీలు, తండా వాసులు, భక్తులు పాల్గొన్నారు.

## నేడు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

ప్రజాపక్షం/చింతలపాలెం: చింతలపాలెం మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ ప్రభుత్వం నూతనంగా తీసుకవచ్చిన భూ భారతి చట్టం 2025పై జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ బుధవారం ఉదయం 11 గంటలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సురేందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## తాటి చెట్టు పైనుండి పడి తీవ్రగాయాలు



ప్రజాపక్షం/వలిగొండ : వలిగొండ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన గోదల వెంకటేశం గౌడ్ (51) శనివారం సాయంత్రం ఐదు గంటలకు ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి కింద పడిపోయి తీవ్రమైన గాయాల పాలయ్యారు. తక్షణమే అతనిని సమీపంలో గల రామన్నపేట గవర్నమెంట్ హాస్పిటల్ తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం హైదరాబాద్ హాస్పిటల్ తరలించారు. తలకు బలమైన గాయాలు వెన్నుపూసకు దెబ్బతినడంతో అతని పరిస్థితి ఆందోళనకారణంగా ఉందని వైద్యులు తెలిపారు.

## ప్రైవేట్ ఆసుపత్రులపై కేసు నమోదు

ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: అర్హత లేకున్న ఉన్నట్లు చెబుతూ ఆసుపత్రులు నిర్వహిస్తున్న వారిపై సూర్యాపేట పట్టణ ఐఎంఎ నాయకులు సూర్యాపేట డిఎస్పీ కె.పార్థసారథికి ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా కేంద్రంలోని సాయిగణేష్ మల్టీ స్పెషాలిటి ఆసుపత్రి, శ్రీకృష్ణ ఆసుపత్రి, యాపిల్ స్కానింగ్ సెంటర్‌లలో అర్హత లేని డాక్టర్లు వైద్యం చేస్తున్నారని వారి అర్హత సర్టిఫికెట్లు నకిలివని ఫిర్యాదులో పేర్కొనగా కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు డిఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

## దాడిని ఖండిస్తూ పంచాయతీ కార్యదర్శుల నిరసన



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారుల ఎంపిక సర్వేలో విధి నిర్వహణలో ఉన్న మిర్యాలగూడ మండలంలోని దీరావత్‌తండా పంచాయతీ కార్యదర్శిపై జరిగిన దాడిని ఖండిస్తూ మంగళవారం తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు జైహిందర్ ఆధ్వర్యంలో మండల ఎంపిడిఓ బాలరాజురెడ్డికి పంచాయతీ కార్యదర్శులు వినతి పత్రం ఇచ్చారు. నల్ల బ్యాడ్జీలతో విధులకు పంచాయతీ కార్యదర్శులు హాజరై భోజన విరామ సమయంలో ఎంపిడిఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులపై దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. తమ ప్రమేయం లేని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో తమకు ఎదురవుతున్న ఇబ్బందులను ప్రభుత్వానికి తెలిపే విధంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో శిరీష, శంకరయ్య, రఘు, అనిత, ప్రవీణ్, నరేందర్‌రెడ్డి తదితర పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## వాగ్దానాలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం



ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి యువజన నాయకుడు రాచకొండ గిరి విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆర్థిక పరిస్థితులు అగమ్య గోచరంగా ఉన్నాయని అధికారంలోకి రావడానికి లక్షల అబద్దాలు హామీలు, అమలుకాని పథకాల పేరిట ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చి వాగ్దానాలను నెరవేర్చక పోగా గత ప్రభుత్వాలను దూషిస్తున్నారు. ఎన్నికలకు ముందు రైతుల కొరకు అని చెప్పి రైతు భరోసా పథకం పేరిట వ్యవసాయ కూలీలకు పన్నెండు వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఇంతవరకు వ్యవసాయ కూలీలను గుర్తించలేదని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే గత ప్రభుత్వంలో సిసి రోడ్ల నిర్మాణం కోరకు మంజూరుచేసిన నిధులను ఉపయోగించుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వమే ఈ నిధులను కేటాయించిందని ప్రజలు గమనిస్తున్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలోనైనా కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి ప్రజలు చెప్తారని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ శాఖ అధ్యక్షులు చిలువేరు బిక్షం, యువనాయకులు కె.రామకృష్ణ, సంద శ్రీకాంత్, గుండమళ్ళ కిరణ్, మహిళా మండల నాయకురాలు చింతకింది ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆగని రోడ్డు ప్రమాదాలు పట్టించుకోని పాలకులు



ప్రజాపక్షం/వేములపల్లి: మండల కేంద్రంలోని అద్దంకి నార్కెట్‌పల్లి ప్రధాన రహదారి పై మరో రోడ్డు ప్రమాదం,వ్యక్తి మృతి, నిత్యం ఏదో ఒక రోడ్డు ప్రమాదం జరిగి కుటుంబాలకు కుటుంబాలే రోడ్డున పడుతున్నాయి మంగళవారం స్కార్పియో ఢీకొని మోటార్ బైక్ పై వెళుతున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పక్కన చోటుచేసుకుంది మృతుడు మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డకు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఈ సంవత్సరం ఇప్పటికే ఈ రోడ్డుపై సుమారు పదికి పైగా రోడ్డు ప్రమాదాలు జరగగా నలుగురు వ్యక్తులు మరణించి వారి కుటుంబాలు దయానియా పరిస్థితికి నెట్టివేయబడ్డాయి అని దీనంతటికీ కారణం రోడ్డు విస్తరణలో ఇరువైపులా సర్వీస్ రోడ్డు లేకపోవడమే కారణమని గ్రామస్తులు వాపోతున్నారు, నిర్మాణ క్రమంలో వేములపల్లి నుండి సుమారు మూడు కిలోమీటర్ల మేరకు ఫ్లైఓవర్ వేస్తామని ఆనాటి ప్రభుత్వ అధికారులు నిర్ణయం తీసుకున్నప్పటికీ మండల కేంద్రానికి చెందిన కొంతమంది బడాబాబులు తమ వ్యాపార అభివృద్ధి కోసం రాజకీయ నాయకుల రాకపోకలకు సౌకర్యం కోసం ఫ్లై ఓవర్ వేయకుండా అడ్డుపడ్డారని వారి నిర్లక్ష్యం వల్లనే అనేక కుటుంబాలు రోడ్డున పడ్డయని పలువురు వారి అభిప్రాయాన్ని వెల్లబుచ్చారు.

## రైతులకు రైతు భరోసా, ఉద్యోగులకు కరువు భత్యం ప్రకటించాలి



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: తెలంగాణ జన సమితి పార్టీని లక్షలాది మందితో 29 ఏప్రిల్ 2018 ప్రారంభించారు ఇప్పటివరకు ఏడు సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆవిర్భావ దినోత్సవం నల్లగొండ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టీజేఎస్ జెండాను జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలతో, అమరుల బలిదానాలతో సాధించుకున్న స్వరాష్ట్రములో ఉద్యమ ప్రభావంతో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా సమిష్టి వనరులను కొల్లగొట్టి తమ ఆస్తులను ఆదాయాలను ఎంచుకున్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో భూమి రికార్డులు ప్రక్షాళన చేయాలని ధరణిలోని తప్పులను సరిచేయాలని, శివన్న గూడెం చర్లగూడెం రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు తగిన నష్టం పరిహారం చెల్లించాలని పోరాటలు చేయాడం జరిగిందాన్నారు.రైతులకు రైతు భరోసా వెంటనే చెల్లించాలని, భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్లకు ఐదు డి ఏ లు బకాయిలు పడినవి వెంటనే చెల్లించాలని, ఉద్యోగ విరమణ పొందిన వారికి రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లాపూర్ క్రాంతి కుమార్ ,డాక్టర్ తోటి నరసింహా చారి ,కే కిరణ్ కుమార్, వంగాల వెంకటరెడ్డి, కట్ల జగన్నాథం ,పాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం

ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : గ్రామపంచాయతీ పరిధిలోని మూడుగుడిసెల తండాకు చెందిన నేనావత్ జగన్ నాయక్ జీజ దంపతుల కుమార్తె శాంతి వివాహానికి మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ద్వారా నేడు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నేనావత్ జగన్ నాయక్ మాట్లాడుతూ నిరుపేద గిరిజన ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం అందించి అండగా నిలిచినందుకు కర్నె ప్రభాకర్‌కు ఎల్లప్పుడూ కృతజ్ఞత భావంతో ఉంటామని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డుపల్లి గాలయ్య, నాయకులు ఉప్పల శ్రీనివాస్, రాసాల వెంకటేష్, గుండమల్ల సతీష్, శికిలమెట్ల ప్రభాకర్, ఎర్రోళ్ల లింగస్వామి పాల్గొన్నారు.

## పక్కాగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం



ప్రజాపక్షం/బీబీనగర్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మండ్ల నిర్మాణం పక్కాగా జరగాలని మండల స్పెషల్ ఆఫీసర్ కె.సుభాషిణి అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పరిశీలనలో భాగంగా మంగళవారం మండలంలోని రుద్రవెల్లి గ్రామానికి మండల స్పెషల్ ఆఫీసర్ కె.సుభాషిణి వెళ్లారు. నిర్మాణం పనుల్లో నాణ్యత పాటించాలని అధికారి తెలిపారు. ఈ సందర్భములో నిర్మాణం చేపడుతున్న పని తీరును, నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమము తోపాటు గ్రామములో పాడి ప్రోక్యూర్ కేంద్రాన్ని సందర్శించారు. రుద్రవెల్లి తోపాటు మండలములో రాఘవపూర్ నందు పాడి ప్రోక్యూర్ సెంటర్, రహింఖాన్ గూడలో ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ టీంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై.శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ భగత్, ఏపీఎం ఎ.శ్రీనివాస్, సంబంధిత గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలు దృష్టి మరల్చేందుకే పథకాల పేర్లు మార్పు

ప్రజాపక్షం/తుర్కపల్లి : హామీల అమలు దృష్టి మరల్చేందుకే పథకాల పేర్లు మార్పు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం పై బిఆరెస్ నాయకులు విమర్శించారు. తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఓర్వలేనితనంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల పేరు మార్పుపై ఉన్న శ్రద్ధ రాష్ట్ర అభివృద్ధిపై ఏమాత్రం లేదుని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ పేరును తొలగించి భూమాత పేరు పెట్టి తాము ఏదో సాధించినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని, కెసిఆర్ పేరు ఏమాత్రం తగ్గించలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ జనరల్ శాగర్ల పరమేష్ యాదవ్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, భాస్కర్ నాయక్, రామోజీ నాయక్, వంకరి రమేష్, కొంతం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుకు, భూమికి భూ భారతినే ఆధారం

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




**ప్రజాపక్షం/చివ్వేంల:** రైతుకు, రైతుల భూమికి భూ భారతి చట్టం 2025నే ఆధారమని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి మాట్లాడారు. రైతులకు భూమినే ఆధారమని ఆ భూమి వివరాలు పట్టా పాసుపుస్తకంలో సరిగ్గా లేకపోవడం ధరణి వల్ల రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని అన్నారు. గ్రామాల్లో విఆర్ఓ వ్యవస్థ లేకపోవడంతో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని భూ భారతితో ఆ సమస్యతో పరిష్కారం అవుతుందన్నారు. గతంలో సాదాబైనామాలు, భూములు రెగ్యులేషన్ కాలేదని కానీ ఇప్పుడు ఆ ప్రక్రియ భూభారతిలో ఉందని తెలిపారు. ధరణిలో మార్పులు చేర్పులకు అవకాశం ఉండేది కాదని భూ భారతితో అవకాశం ఉందన్నారు. ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు ఉన్నట్లుగా ప్రతి భూమికి భూధార్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాలు ఎంపిక చేసి భూ భారతి చట్టం ద్వారా సమస్యల పరిష్కారం జరుగుతుందని, త్వరలోనే జిల్లాకో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరించబడుతాయని చెప్పారు. చట్టంపై రెవెన్యూ అధికారులకు శిక్షణ నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం భూ భారతి చట్టం గురించి రైతులకు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, మండల ప్రత్యేక అధికారి జగదీష్ రెడ్డి, ఎంపిడిఓ సంతోష్ కుమార్, ఏఓ వెంకటేష్, అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## లోప పోషణ చిన్నారులను గుర్తించిన ఐసిడిఎస్ సిబ్బంది

**ప్రజాపక్షం/డిండి;** డిండి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని డిండి సెక్టార్‌లో అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్న 05 సంవత్సరాల చిన్నారులను గడ్డమీదతండా, గోనకోల్ అంగన్‌వాడీ కేంద్రాలలో సెక్టార్ సూపర్ వైజర్ మాదిరెడ్డి రేణుకరెడ్డి, ఇతర సూపర్‌వైజర్లు చిట్టెమ్మ, విజయలక్ష్మి , అంగన్‌వాడీ టీచర్స్ మంగమ్మ, సత్యవాణి, చంద్రకళ, పద్మ, భవాని, మణెమ్మ, లావణ్య, చంద్రకళ, సంధ్యలు కలిసి ప్రతి చిన్నారి వయస్సుకు తగ్గ ఎత్తు, బరువుతోపాటు జబ్బ చుట్టుకొలతలు చూసి లోప పోషణ కు గురవుతున్న చిన్నారులను గుర్తించారు. తగిన వైద్య సేవలు అందించి ఫిడింగ్ బాలామృతం ప్లస్ ఇవ్వడం జరుగుతుందని, అతి తీవ్ర లోప పోషణకు గురిఅయిన వారిని జిల్లాలోని ఎన్ఆర్‌సికి పంపించి, మెరుగైనా ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందని తల్లులకు వివరించారు.

## ఇందిరమ్మ ఇల్లు రాలేదని వాటర్ ట్యాంక్ ఎక్కి హల్ చల్



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** మండలంలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన కనకనయ్య అనే వ్యక్తి తనకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని హల్ చల్ చేశారు. బాధితుడు కనకయ్య మాట్లాడుతూ తమకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానంటే కొందరు తన వద్ద డబ్బులు తీసుకొని మోసం చేశారని ఆరోపించారు. ఇండ్ల జాబితాలో తన పేరు లేదని ఆరోపించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో కిందకు దిగాడు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/ఉండవెల్లిః** అల్లంపూర్ నియోజకవర్గ లోని అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే విజయుడు శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం అలంపూర్ పట్టణంలోని మూడవ వార్డులో సిసి రోడ్డు పనులకు స్థానిక ఎమ్మెల్యే విజయుడు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టి యు ఎఫ్ ఐ ఈ డి నిధులను మంజూరైనట్లు పార్టీ పనులకు నాణ్యతగా చేపట్టి ప్రజలు అభివృద్ధికి దోహద పడాలని వారు కోరారు. కాంట్రాక్టర్ పనులకు నాణ్యతంగా చేపట్టేందుకు అధికారులని ఆదేశించారు. ఈసందర్భంగా మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ శంకర్ రెడ్డి, టిఆర్ఎస్ కార్యకర్తలు , ఎమ్మెల్యే , అభిమానులు పాల్గొన్నారు.



## ముస్లిం నిరుపేదలకు న్యాయం చేసేందుకు ఏర్పడిన ధార్మిక సంస్థనే వక్ఫ్ సవరణ చట్టం



**ప్రజాపక్షం/ ఎర్రవల్లి :** ఇటిక్యాల మండలం సాతర్ల గ్రామంలో మండల అధ్యక్షుడు అబ్దుల్ ఏర్పాటు చేసిన సమావేశంలో జోగులాంబ గద్వాల మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి హాజరై మాట్లాడుతూ ఇప్పుడు నరేంద్ర మోడీ ప్రభుత్వంలో పార్లమెంట్ లో వక్ఫ్ బిల్ల ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత లభించినట్లయిందని అన్నారు. వక్ఫ్ చట్టం వల్ల పేద ముస్లింలకు లాభం కలుగుతుంది. ఈ బిల్లుతో ఇప్పుడు సామాజిక న్యాయం జరిగే ఓ ఆధునిక యుగంలోకి ప్రవేశస్తున్నామని, ప్రతీ పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. వక్ఫ్ చట్టం ఏర్పాటు లక్ష్యం వందల ఏళ్ళు గడిచినా నెరవేరలేడు. ఈ వక్ఫ బిల్లు క్రమబద్ధీకరించడం తో భవిష్యత్ లో ముస్లిం సమాజానికి యోగకరమైన ఆర్థిక సమాజానికి ప్రగతికి, ఉపయోపడుతాయని దీని వలన ముస్తిం సమాజానికి ఆర్థికంగా లబ్ధిచేకూరుతుంది. కారీ ఈ ఆస్తుల వల్ల ఏ ఒక్క పేద ముస్లింలకు న్యాయం జరగలేదు. కొందరు ముస్లిం పెద్దల కబంద హస్తాల్లో బంధీ అయిపోయింది. నిరుపేద ముస్లిం లకు న్యాయం చేస్తాం అంటుంటే కాంగ్రెస్ తో కలిపి ధర్నాలు చేస్తున్నారు. వక్ఫ్ పేరుతో అవినీతి జరుగుతోంది, అమాయకులు నష్టపోతున్నారన్న విషయాలన్నీ కేంద్ర దృష్టికి రావడం వల్లే సవరణలు. 2018 రిపోర్ట్ ప్రకారం ఈ దేశంలో 8 లక్షల ఎకరాలు భూములు వక్ఫ్ ఆస్తులున్నట్లు తేలింది. కాశ్మీర్ పెహల్గామ్ ఘటనను భారతీయులుగా మనందరం ముక్త కంఠంతో ఖండించాలి. ఐఖ్యంగా ఉండాలి, ఉగ్రవాదాన్ని రూపుమమాపాలి. ఈ కార్యక్రమంలో వక్ఫ్ సవరణ కమిటీ బీజేపీ జిల్లా కన్వినర్ నాగేశ్వర్ రెడ్డి, నాగరాజు, నర్సింహులు , లక్ష్మ ణ్ గౌడ్, అచ్చుతా రెడ్డి, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి పేదలకు వరం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సీఎం సహాయ నిది పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 25వ వార్డుకు చెందిన కలీంకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కును ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఆపద సమయంలో సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గోదాల జానకిరాంరెడ్డి, చిలుకూరు బాలు, నూకల వేణుగోపాల్ రెడ్డి, దేశిడి శేఖర్‌రెడ్డి, రేపాల మధు తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడేషన్ల సమస్యకు త్వరలో పరిష్కారం

### -ఐజెయు నేతలతో మంత్రి పొంగులేటి

**ప్రజాపక్షం/ ఖమ్మం :** రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యకు త్వరలో పరిష్కారం చూపుతామని రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై మంగళవారం ఖమ్మంజిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంత్రికి వినతి పత్రాన్ని సమర్పించారు. అక్రిడేషన్ల గడువు ముగిసి చాలా కాలమైన కొత్త అక్రిడేషన్లు మంజూరు చేయలేదని హెల్త్ కార్డులు పని చేయడం లేదని ఇతర జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రంలో కోరారు. దీనికి స్పందించిన మంత్రి పొంగులేటి కొత్త అక్రిడేషన్ల జారీపై మార్గదర్శకాలను తయారు చేసేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేశామని ఆ కమిటీ ఇచ్చిన నివేదికను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, హెల్త్ కార్డు, ఇండ్ల స్థలాలు ఇతరత్రా సమస్యలపై త్వరలో జర్నలిస్టు సంఘాలతో సమావేశమవుతామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజె (ఐజెయు)రాష్ట్ర కార్యదర్శి కె. రాంనారాయణ మాట్లాడుతూ గడిచిన పదేళ్ల కాలంలో జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలు సరిగ్గా అమలు జరగ లేదని స్టేట్ లెవల్ అక్రిడేషన్ కమిటీ తెలంగాణ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ వెజ్ బోర్డు సిఫారసు అమలుకు సంబంధించి త్రైపాక్షిక కమిటీ ఏర్పాటు చేయాలని జర్నలిస్టులపై దాడులకు సంబంధించి ఒక హైపవర్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె మోహినుద్దీన్, సీనియర్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు నలజాల వెంకట్రావు, మామిడాల భూపాల్, జనార్ధనచారి, పసుపులేటి సత్యనారాయణ, నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, నాయకులు వేణుగోపాల్, మేడి రమేష్, కళ్యాణ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖలో అవినీతి ఊట




**ప్రజాపక్షం/ఖమ్మం/మణుగూరు:** అటవీ శాఖలో కొంత మంది అధికారులు ఊడలు దిగిన మర్రుల్లా కార్యాలయాల నుంచి కదిలే పరిస్థితి లేదు. దశాబ్దాల తరబడి ఒకే చోట పాతుకుపోయి కంచె చేను మేస్తున్న చందంగా అటవీ శాఖను భ్రష్టు పట్టిస్తున్నారు. వీరి తీరుతో అటవీ శాఖలో అవినీతి ఊట రోజు రోజుకు పెరిగిపోతుంది. ముడుపులిస్తేనే బిల్లులు ముడతాయంటూ హెచ్చరించడమే కాకుండా అంతా నా కనుసన్నల్లోనే ఉంటుంది. జిల్లా అధికారులైనా మరెవరైనా నా మాట వినాల్సిందేనంటూ ఆ అటవీ అధికారి చెబుతుండటంతో ఈ డివిజన్ పరిధిలో ఉద్యోగులు లబోదిబోమంటున్నారు. సారుకు ఫోన్ చేస్తే ఏ మంటారోనని ఉద్యోగులు వణికిపోతున్నారు అవినీతి నిరోధక శాఖాధికారులు ఈ అధికారిపై దృష్టి సారించాల్సి ఉంది. మణుగూరు డివిజన్‌లో అటవీ శాఖాధికారిగా పనిచేస్తున్న ఈయన సాటి ఉద్యోగులు కమిషన్లు ఇస్తే తప్ప బిల్లులు చెల్లించే పరిస్థితి లేదు. మణుగూరు డివిజన్ పరిధిలోని అటవీ శాఖలోని వివిధ సెక్షన్లలో పనిచేసిన ఉద్యోగులు బిల్లుల కోసం డివిజనల్ అధికారిని ఆశ్రయిస్తే ముడుపులు ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తున్నారని వాపోతున్నారు. ఉద్యోగులు బయటకు చెప్పుకోలేక, బిల్లులు రాక సతమతమవుతున్నారు. అటవీ శాఖలో వన్య ప్రాణుల సంరక్షణ, అడవిని రక్షించేందుకు అనేక పనులు వివిధ సెక్షన్లలో జరుగుతుంటాయి. ఆ పనులు సక్రమంగా చేసిన కమిషన్ల కోసం బిల్లులను చెల్లించడం లేదని ఆ డివిజన్ పరిధిలో పని చేస్తున్న ఉద్యోగులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై దృష్టిసారించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. బిల్లుల చెల్లింపులో కమిషన్ కోసం ఇబ్బందులు పెడుతున్న ఈ అధికారిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు నిర్ణీత గడువులోగా పూర్తి

**ప్రజాపక్షం/బీబీనగర్ :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు నిర్నీత గడువు లోపల పూర్తి చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ ఆధికారి కె. శోభారాణి అన్నారు. మంగళవారం బీబీనగర్ మండల పరిషత్ కార్యాలయంను జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ ఆధికారి కె.శోభారాణి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస్ అప్లికేషన్ అఫ్ లైన్, ఆన్లైన్ వ్యత్యాసం స్వికరణ పూర్తి చేయాలని కోరారు. కార్యాలయ సిబ్బంది పని తీరు పై సంతృప్తి వ్యక్తం చేసినారు. అనేక అంశాలపై సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై.శ్రీనివాస్ రెడ్డి, మండల సూపరింటెండెంట్ ఏ.హరిశివకుమారు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



